క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలి



విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ, సీడీపీఓ, దాత

హుజూర్‌నగర్ : విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఎంఈఓ సైదానాయక్, సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌కు చెందిన వ్యాపారి తండు సైదారత్నల్ సహకారంతో రూ.16 వేల విలువ గల డిక్షనరీలను పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయవాణీదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్, ప్రసాద్, ధీనారాణి, శైలజ, శ్రీదేవి, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

గరిడేపల్లి : హైదరాబాద్‌లోని కాచిగూడలో గల మున్నూరు కాపు భవన్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ దూళిపాళ ధనుంజయ్‌నాయుడు కోరారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. సమావేశానికి బీసీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆర్‌ఎంపీ అసోసియేషన్ నుంచి ముగ్గురి సస్పెన్షన్

మునగాల : సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మండలానికి చెందిన ముగ్గురు ఆర్‌ఎంపీ వైద్యులను రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు అసోసియేషన్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బుధవారం ఆర్‌ఎంపీ అసోసియేషన్ జిల్లా క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు ఎస్‌పీ.వెంకటప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌ఎంపీ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సరికొండ నాగరాజు, మండల మాజీ అధ్యక్షుడు లేళ్ల లింగయ్య, ఈసీ మెంబర్ వెలది వెంకటప్పాచారి గత కొంతకాలంగా సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్ అసోసియేషన్ సంఘం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. నేటి నుంచి వీరికి సంఘానికి ఎటువంటి సంబంధం లేదని చెప్పారు.

జెడ్పీటీసీ కారు తనిఖీ



చిల్లేపల్లి వద్ద జెడ్పీటీసీ నర్సయ్య కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

నేరేడుచర్ల : ఎన్నికల నిబంధనలో భాగంగా మండలంలోని చిల్లేపల్లి బ్రిడ్జి వద్ద బుధవారం నేరేడుచర్ల జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య కారును ఎస్‌ఐ పచ్చిపాల పరమేష్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. కారులో నగదు లభించపోవడంతో వదిలేశారు.

నడిగూడెంలో వర్షం

నడిగూడెం : మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం దాదాపు గంటపాటు కుండపోత వర్షం కురిసింది. దీంతో పలు వీధులు జలమయం అయ్యాయి. స్థానిక వాగులో నీరు ప్రవహించింది. మెట్ట పంటలతో పాటు, వరికి వర్షం ప్రాణం పోసింది. రోజంతా ఎండతో ఉక్కపోతగా ఉండి, ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది.

క్షేత్ర సందర్శనకు వెళ్లిన మహిళలు

గరిడేపల్లి : మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ సహాయంతో చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ పొందుతున్న మహిళలు బుధవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలకు మిలెట్స్ ప్రాసెసింగ్, ప్యాకింగ్, సీలింగ్ లేబుల్‌పై ఇన్‌చార్జ్ ప్రదీప్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్ సుగంధీ మాట్లాడుతూ మహిళలు చిరుధాన్యాలతో బేకరీ ఉత్పత్తులు తయారు చేసి స్వయం ఉపాధి పొందవచ్చని అన్నారు. మహిళలు పాల్గొన్నారు.

ఆర్డీఓకు ఫిర్యాదు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ల బదిలీల విషయంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన విషయంపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మన్సూర్‌అలీ బుధవారం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఏఎస్పీ

సూర్యాపేట క్రైం : సూర్యాపేట జిల్లా ఎస్పీగా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం ఏఎస్పీ నాగేశ్వర్‌రావు ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఎస్పీకి డీఎస్పీలు, సీఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అద్దె భవనాల్లో అరకొర వసతులు

- ఇబ్బందులు పడుతున్న పాలకవర్గాలు, అధికారులు, ప్రజలు
- పక్కా భవనాలు నిర్మించాలని వేడుకోలు



సీతానగరంలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయం



ఈదులవాగుతండాలో..

మునగాల : మండలంలో నూతనంగా ఏర్పాటు అయిన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 2018లో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. నాటి నుంచి సదరు గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించలేదు. దీంతో అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ పాలకవర్గాలు కాలం వెళ్లదీస్తున్నాయి. మండలంలో 2018 లో నేలమర్రి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈదులవాగుతండా, ఆకుపాముల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నర్సింహాపురం, కోదండరామాపురం, బరాఖత్‌గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కృష్ణానగర్, రేపాల గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న సీతానగరం తండాలను ప్రభుత్వం ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. వీటిలో నర్సింహాపురం, కోదండరామాపురం గ్రామాల్లో గ్రామపంచాయతీల భవనాలకు ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేయగా ప్రస్తుతం ఆయా రెండు భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. కానీ మరో మూడు గ్రామపంచాయతీలకు నేటివరకు పక్కా భవనాలు ఏర్పాటు చేయలేదు. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామపంచాయతీల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేదు. కనీసం 2024లో నూతనంగా వచ్చే ప్రభుత్వమైన కొత్త గ్రామపంచాయతీలకు నూతన భవనాలు నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామపంచాయతీల ప్రజలు కోరుతున్నారు.

పక్కా భవనం నిర్మించాలి



మా గ్రామంతో పాటు సీతానగరంతండా గతంలో రేపాల గ్రామపంచాయతీ పరిధిలో ఉండేది. 2018లో ప్రభుత్వం సీతానగరంను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసింది. కానీ నేటివరకు గ్రామపంచాయతీకి పక్కా భవనం నిర్మించలేదు. అధికారులు స్పందించి పక్కా భవనం నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలి.

– గోగుల లక్ష్మణ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు, సీతానగరం

అద్దె భవనంలోనే పాలన



2018 సంవత్సరంలో మా ఈదులవాగు తండాను నేలమర్రి గ్రామపంచాయతీ నుంచి విడదీసి ప్రభుత్వం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. ఐదేళ్లు పూర్తయినప్పటికీ ఇంతవరకు గ్రామపంచాయతీ కార్యాలయానికి పక్కా భవనం మంజూరు చేయలేదు. దీంతో అద్దె భవనంలో అరకొర వసతుల నడుమ పాలకవర్గం పాలన కొనసాగిస్తోంది.

– బాణోతు నాగరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, ఈదులవాగుతండా

ప్రతిపాదనలు పంపాం

మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు గ్రామపంచాయతీలతో పాటు నారాయణగూడెం, నర్సింహులగూడెం గ్రామాల్లో నూతన భవనాల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపాం. కానీ నర్సింహాపురం, కోదండరామాపురం గ్రామాలకే నిధులు మంజూరు కావడంతో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. నిధులు మంజూరు కాగానే నూతన భవనాల నిర్మాణం చేపడతాం.

– భూపాల్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి, మునగాల

దోచుకుని దాచుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : నియోజకవర్గంలో అధికారం చేపట్టిన బీఆర్‌ఎస్ సన్నాసులు, దద్దమ్మలు అభివృద్ధిని విస్మరించి భూములను ఆక్రమించి, ఇసుక, గనులు, వైన్స్ వ్యాపారులను దోచుకుని దాచుకుంటున్నారని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. బుధవారం మండలంలోని గోపాలపురంలో బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి 200 మంది ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపాలపురంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు గుర్తుచేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ బ్లాక్, మండల అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, వీరారెడ్డి, సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, మాజీ సర్పంచ్‌లు చీకూరి సోమయ్యగౌడ్, భిక్షం, దస్తగిరి, గురువయ్యగౌడ్, బ్రహ్మం, తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో వివిధ పార్టీలకు చెందిన పలువురు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. కొత్త పాత అనే తేడా లేకుండా అందరిని సమానంగా చూసే పార్టీ ఒక్క బీఆర్‌ఎస్ అని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, అనిత రామకృష్ణ, ప్రదీప్, నరేష్, వసంత్, చంటి, సత్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సైదిరెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్ : మండలంలోని లక్కవరంలో గంగమ్మ ఆలయ నిర్మాణానికి ఇటీవల రూ.50 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బుధవారం ఆ గ్రామస్తులు హుజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య నరేష్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు 50 వేల మెజార్టీ ఖాయం

- కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి



ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో కాంగ్రెస్ పార్టీకి 50 వేల మెజార్టీ రావడం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఎస్.పద్మావతిరెడ్డి జోస్యం చెప్పారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్రలో భాగంగా బుధవారం ఆమె మండలంలోని ఆకుపాముల, కోదండరామాపురం, నర్సింహాపురం, ముకుందాపురం, బరాఖత్‌గూడెం, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, కలకోవ, నారాయణగూడెం, కృష్ణానగర్, మునగాల గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించి గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు ఖచ్చితంగా అమలవుతాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే అందినాయి తప్ప అర్హులైన లబ్ధిదారులకు అందలేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, పార సీతయ్య, వంగవేటి రామారావు, మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, ఎలక శ్రీలతారెడ్డి, నాగిరెడ్డి విజయమ్మ, విలాసకవి రామరాజు, లిక్కి రామరాజు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, వీరబాబు, శంకర్, రాధాకృష్ణ, శ్రీనివాసరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మునగాల : మండల పరిధిలోని తాడువాయిలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్రలో భాగంగా మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సభలో గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కోదాడ మాజీ ఎమ్మెల్యే ఎస్.పద్మావతిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కారింగుల వీరయ్య, కారింగుల వెంకన్న, వార్డు సభ్యుడు కొండమీది గుర్వయ్య, దేశగాని గుర్వయ్య, మంగమ్మ, లొడంగి రమేష్, లొడంగి సాయి, దగ్గుల కృష్ణయ్య, లింగయ్య, నాగేష్, శ్రీను, పిచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, సైదులు, నాగేశ్వరరావు, మల్లయ్య, హుస్సేన్, సత్యం, వెంకటేశ్వర్లు, నరసయ్య, అచ్చులయ్య ఉన్నారు.

రక్తదానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళకు అవసరమైన ఏ పాజిటివ్ రక్తాన్ని జనచైతన్య ట్రస్ట్ సహాయంతో డోనర్ సురేష్‌రెడ్డి బుధవారం రక్తదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



సిరిపురంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నడిగూడెం : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యారోగ్య శాఖ సూపర్‌వైజర్ జి.విజయ్ కోరారు. బుధవారం మండల పరిధిలోని సిరిపురంలో మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమంలో భాగంగా హెల్త్ వెల్‌నెస్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. వివిధ కారణాల వలన వ్యాక్సిన్ వేయించుకోని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు, గర్భిణులను గుర్తించి వ్యాక్సిన్ వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయకుమారి, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, ఉమ, అరుణమ్మ పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కారం

కోదాడరూరల్ : గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. బుధవారం కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. కాగా సమావేశానికి 16 మంది సర్పంచ్‌లకు గాను ఆరుగురు, ఎంపీపీతో కలిపి తొమ్మిది మంది ఎంపీటీసీలు ఉండగా ఆరుగురు మాత్రమే హాజరయ్యారు. 22 మంది వివిధ శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా 12 మంది మత్రమే హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు వారి ఎజెండాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిషత్‌కు వేలం ద్వారా వస్తున్న తారకరామ కాంప్లెక్స్ నిధులు, పాత ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన షాప్‌ల అద్దెలను ఏ పనులకు వినియోగిస్తున్నారో లెక్క చూపాలని కోరారు. కాగా సగానికి పైగా ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కాకపోవడంతో సమావేశం మొక్కుబడిగా జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, పీఆర్ఏఈ రాము, ఏఓ రజిని, వ్యవసాయాధికారి నాగేంద్రబాబు, ఆర్ఐ వెంకటనగేష్, ఎంఈఓ సలీం షరీఫ్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు ఉన్నారు.

పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు



కోదాడరూరల్ : పార్టీలో చేరిన వారితో ఎంపీపీ కవిత

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామలక్ష్మీపురంనకు చెందిన ముప్పై కాంగ్రెస్ కుటుంబాలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి తాము అండగా ఉంటామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలో గ్రామాల్లో నాయకులు అందరిని సమన్వయం చేసుకుంటూ బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, అన్నెం వెంకట్‌రెడ్డి, బుచ్చమ్మ వెంకట్‌రెడ్డి, అన్నెం పెద్దఅంజిరెడ్డి, బెల్లంకొండ బ్రహ్మం, అన్నెం అంజిరెడ్డి, రమేష్ ఉన్నారు.

స్వచ్ఛందంగా కాలువకు మరమ్మతులు



ఎల్‌- 2, ఎల్‌- 3 కాలువకు మరమ్మతులు చేయిస్తున్న రైతులు

చిలుకూరు : సాగర్ కాలువకు నీరు విడుదల చేయడంతో పొలాలకు నీరు వెళ్లేందుకు మండల కేంద్రం పరిధిలోని ఎల్‌- 2, ఎల్‌- 3 కాలువను రైతులు స్వచ్ఛందంగా డబ్బులు వేసుకొని మరమ్మతులు చేయించుకున్నారు. అధికారులు ప్రతి ఏడాది లక్షల రూపాయలు కాలువల మరమ్మతులకు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారని, కానీ కాలువల మరమ్మతులను పట్టించుకున్న నాథుడే లేడని ఆరోపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్లు కొండా సోమయ్య, బెల్లంకొండ సైదులు, ఉపసర్పంచ్ ముక్కా లక్ష్మీనారాయణ, రైతులు బెల్లంకొండ ప్రభాకర్, సుల్తాన్, వెంకటేశ్వర్లు, చిలువేరు ఆంజనేయులు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికల పట్ల వివక్ష చూపించొద్దు



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : సమాజంలో బాలికల పట్ల తల్లిదండ్రులు, సమాజం వివక్ష చూపించొద్దని హెచ్‌ఎం బట్టు మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ బాలికల దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి జిలకర రామాస్వామి, సభ్యులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, గంట రంగారెడ్డి, ఉపాధ్యాయులు నర్సకుమారి, పద్మావతి, సైదులు, రషీద్‌ఖాన్, శౌరీ, కళ్యాణి, అన్నపూర్ణ, నర్సింహరావు, మాధవి, భవాని, రవి, కృష్ణ, ప్రసాద్, శ్రవంతి, కల్పన, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు ఉన్నారు.

డ్రోన్ కెమెరా పర్యవేక్షణను రద్దు చేయాలి



మునగాల : ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న ములకలపల్లి రాములు



హుజూర్‌నగర్ రూరల్ : ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు

మునగాల : ఉపాధి హామీ పని ప్రదేశంలో డ్రోన్ కెమెరా పర్యవేక్షణను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు కోరారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లుకు ఆయన వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీల పని పర్యవేక్షణ డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని, దాని ఆధారంగానే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ నిర్ణయం సబబు కాదని, ఈ విధానంతో కూలీలకు తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొంపగు జానయ్య, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు ఆరె.రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, వెంకులు, వెంకయ్య పాల్గొన్నారు.

'ఉపాధి'చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

హుజూర్‌నగర్‌రూరల్ : ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషనబోయిన హుస్సేన్ ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని, ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని బుధవారం హుజూర్‌నగర్‌లో సీపీఎం, సీఐటీయూ నాయకులతో కలిసి ఎంపీడీఓ శాంతకుమారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు తంగెళ్ల గోపరాజు, శీలం శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు అవాస్తవం

మునగాల : మండలంలోని నేలమర్రిలో సీపీఎంకు చెందిన పలువురు మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఎస్.పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వచ్చిన వార్తలో వాస్తవం లేదని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యుడు బట్టుపల్లి ఉపేందర్, మామిడి గోపయ్య ఖండించారు. బుధవారం వారు మునగాలలో విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో సీపీఎం నుంచి ఎవరూ కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి తెరవెనుక రాజకీయం చేసే వ్యక్తులు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి జలగం జీడయ్య, కొంపెల్లి కోటయ్య, బచ్చలకూరి సుధాకర్, బట్టుపల్లి సుందరయ్య, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, గోవర్ధన్ పాల్గొన్నారు.

దళితబంధు నిలిపివేయాలని ఫిర్యాదు చేయడం అన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న చింత బాబు

కోదాడ : దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకం అమలును నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబు మాదిగ అన్నారు. బుధవారం కోదాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితబంధు నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి ఇచ్చిన ఫిర్యాదు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఫిర్యాదు చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. సమావేశంలో బచ్చలకూర నాగరాజు, పోలంపల్లి శ్రీను, కొత్తపల్లి శ్రీను, అనీల్, కందుల శ్రీను, కోటేశ్వరరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

● కోదాడ కేంద్రంగా ఇసుక దందా..!



కోదాడ : పైఫొటోలో ఇసుక లారీని చూడండి.. చిన్నపాటి గుట్టను తలపిస్తుంది. ఇసుకను ఇలా కూడా రవాణా చేస్తారా అని అనిపిస్తుంది కదా. అవును నిబంధనలను ఉల్లంఘించి టన్నుల కొద్ది ఇసుకను దొడ్డిదారిన కోదాడకు తరలించి అమ్ముకుంటున్నారు కొందరు. సాధారణంగా అనుమతి ఉన్న ఇసుక క్వారీల నుంచి ఈవిధంగా ఇసుకను రవాణా చేయడాన్ని అధికారులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరు. ఇలా ట్రక్కు మీద గుట్టలా తరలిస్తున్నారంటే ఇది అక్రమ వ్యాపారమేనని చూడగానే చెప్పవచ్చు. ఈ ఇసుక దందా కొద్ది రోజులగా యథేచ్ఛగా సాగుతున్నా ఎవ్వరూ పట్టించుకోకపోవడం వెనుక కాసుల కక్కుర్తి ఉందనే ఆరోపణలున్నాయి. అయితే ఇతర ప్రాంతాల నుంచి దొడ్డిదారిన కోదాడలోని ఖాళీ వెంచర్లలో పోసి ఆ తరువాత ట్రాక్టర్ల ద్వారా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఈ దందాలో ఇద్దరు వ్యాపారులు అధికారులను మచ్చిక చేసుకొని దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చిలుకూరులో ప్రమాదకరంగా గుంత



చిలుకూరులోని బస్టాండ్ సెంటర్‌లో తీసిన గుంత

చిలుకూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో వర్షపు నీరు వెళ్లడానికి తీసిన గుంత ప్రమాదకరంగా ఉంది. బస్టాండ్ సెంటర్ నుంచి దూదియాతండా వెళ్లే రోడ్డు ఇరుపక్కల దుకణాదారులు ఆక్రమించి నీరు వెళ్లకుండా మట్టి పోయడంతో వర్షం వచ్చినప్పుడు నీరు రోడ్డు మధ్యలో నిలుస్తోంది. అయితే 20 రోజుల క్రితం నిలిచి వర్షపు నీరు వెళ్లడానికి గ్రామ పంచాయతీ సిబ్బంది గుంత తీసి డ్రెయినేజీలోకి నీరు వెళ్లేలా చేశారు. నాటి నుంచి గుంతను పూడ్చలేదు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే గుంతను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాగటి నారాయణకు ఉపాధ్యాయుల నివాళి



నారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కోదాడ : ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాగటి నారాయణ మృతి ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు అన్నారు. బుధవారం కోదాడ యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన నారాయణ ప్రథమ వర్ధంతిలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, టీపీ జనార్దన్, చందా శ్రీను, ఉపేందర్, పిచ్చయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు, బాబు, అక్షపతి తదితరు లు పాల్గొన్నారు.

బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా బుడిగె మల్లేష్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బుడిగె మల్లేష్‌యాదవ్ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మల్లేష్‌యాదవ్‌ను నియమిస్తున్నట్లు బుధవారం ప్రకటించారు.